మంత్రి ఉత్తమ్‌ను కలిసిన వాస్విక్ ఫౌండేషన్

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు

బచ్చన్నపేట, జూలై 22 : రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం ఢిల్లీలోని తన నివాసంలో వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతి హేమంత్ కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించినట్లు వారు వెల్లడించారు. అనంతరం వాస్విక్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి వారిని కోరారు. ఆయన వెంట శ్రీశైలం, విక్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

బచ్చన్నపేట, జూలై 22 : వడ్డెరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు శివరాత్రి రాజు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెక్కాడితే కాని డొక్క నిండని వృత్తితో వడ్డెరలు నానా కష్టాలు పడుతున్నారన్నారు. ప్రమాదకర వృత్తితో కుటుంబాలను వెల్లదీసుకుంటున్న వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్

లింగాలఘనపురం, జూలై 22 : ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సాధ్యమైనంతవరకూ ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలన్నారు. పాతగోడల సమీపంలో, శిథిలమైన నివాస గృహాల్లో ఉండొద్దన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా సంచరించాలన్నారు. పాలకుర్తి– జనగామ రూట్లో దారి మళ్లించామన్నారు. పటేలుగూడెం సమీపంలోని వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నదని ఆయన వివరించారు. ఎడతెరిపిలేని వర్షాలతో ఏ సమయంలోనైనా రోడ్డుపైకి వరదలు చేరే అవకాశముందన్నారు. వంతెన పనులు పూర్తిగానందున దారిని మళ్లించామన్నారు. జనగామ నుంచి పాలకుర్తివైపు వెళ్లే ప్రయాణికులు, పాలకుర్తి నుంచి జనగామ వైపు వెళ్లే వాహన చోదకులు నేలపోగుల మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్సై చింత రాజు ఉన్నారు.

జనగామ పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

జనగామ, జూలై 22 (నమస్తే తెలంగాణ) : జనగామ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జనగామ, చేర్యాల పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు నిధులు కేటాయించేలా చూడాలని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మొగుళ్ల రాజిరెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు బహుమతులందిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా మహాకవి దాశరథి జయంతి

జఫర్‌గఢ్, జూలై 22 : మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగ అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కట్కూరి మహేందర్ ఆధ్వర్యంలో బాల కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. దాశరథి కృష్ణమాచార్యులను స్మరిస్తూ పాటలు, కవితలు, పద్య పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూక్యా నరేశ్, నాగలక్ష్మి, జానీ నాయక్, కిరణ్‌కుమార్, కందగట్ల గణేశ్ పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దు

జఫర్‌గఢ్, జూలై 22 : రూ.లక్షలోపు పంట రుణం మాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దని మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబి అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తొలి విడుత లో రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షలోపు రుణాలను మాఫీ చేసిందన్నారు. కొంతమంది రైతులకు రేషన్‌కార్డు నంబర్లు, అడ్రస్ సరిగా లేకపోవ డంతో సాంకేతిక సమస్యలు ఏర్పడి రుణమాఫీ జరుగలేదని ఆమె వివరించారు. పూర్తి వివరాలతో సంబంధిత రైతులు మండల వ్యవసాయాధికారి, ఏఈవోలను కలిసి సమాచారం అందించాలని కోరారు. ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ సైతం అమల పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బోగోట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి జెర్రిపోతుల యాదమ్మ, భర్త: రాములు @ రామయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకొన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతర–ములు నాక్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్–రిజిస్ట్రారు జనగాం వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండల పరిషత్ దేవరుప్పుల, గ్రామపంచాయితీ బోర్డు కడవెండి, కడవెండి గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 4–27A3 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణము: 139.00 చ.గ.లు, సరియగు 116.22 చ.మీ.లలో ఆర్.సీ.సీ. కట్టుడి విస్తీర్ణము: 216.00 చ.అ.లు, నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్సియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: సురుగూరి సోమయ్య గారి ఇల్లు, దక్షిణము: రోడ్డు, తూర్పు: జెర్రిపోతుల కొండయ్య గారి ఇల్లు, పడమర: 12 అడుగుల రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- వినతులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- అధికారులకు కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా ఆదేశం

ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ, జూలై 22 (నమస్తే తెలంగాణ) : 'ప్రజావాణి' వచ్చిన దరఖాస్తులు, వినతులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్‌తో కలిసి ఆయన ఆర్జీదారుల సమస్యలను తెలుసుకుని వినతిపత్రాలు స్వీకరించారు. జనగామ మండలం యశ్వంతాపురానికి చెందిన బొట్ల కిష్టయ్య తన 10 గుంటల భూమికి పాస్‌బుక్ ఇవ్వాలని దరఖాస్తు చేశాడు. బచ్చన్నపేట మండలం కొన్నెకు చెందిన కమల, సిద్ధమ్మ, సుగుణ, పద్మ తమ భూముల మ్యుటేషన్, పాస్‌బుక్‌ల కోసం దరఖాస్తు చేశారు. తరిగొప్పుల మండలం బొత్తలపర్రెకు చెందిన భూక్యా శ్రీనివాస్ తమ తాత పేరున ఉన్న వ్యవసాయ భూమిని సర్వే చేయించి తన పేరున పట్టాదారు పాస్‌బుక్ ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాడు. చీటకోడూరుకు చెందిన అనంతోజు శశిధర్ తమ 24 గుంటల భూమిని పట్టా చేయాలని కోరాడు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటకు చెందిన కే ఉమారాణి మున్సిపాలిటీ పరిధిలోని దుర్గానగర్‌లో కరెంట్ స్తంభాలు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని, కొత్తగా రెండు స్తంభాలు వేయించాలని కోరారు. వివిధ అంశాలపై మొత్తం 54 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు.

అధికారులు వెంటనే స్పందించాలి..

ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్ అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను సరైన రీతిలో నిర్వహించాలన్నారు. మిగిలిన ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి పూర్తిచేయాలని షేక్‌రిజ్వాన్‌బాషా సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీవో మొగులప్ప, డీఈవో రాము, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, డీడబ్ల్యూవో జయంతి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ వివిధ శాఖల అన్ని శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణికి సంబంధించిన మిగిలిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, త్వరగా పరిష్కరించాలని సూచించారని వివరించారు. వివిధ శాఖలకు చెందిన ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్‌కు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఐడీవోసీ ఆఫీస్‌తోపాటు వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలులు, పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులు కొనసాగించాలన్నారు. రైతు రుణ మాఫీకి సంబంధించి సంబంధిత బ్యాంకులను అధికారులు సందర్శించి, రైతుల రుణాలు, వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అంశాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రతి గురువారం పాఠశాలలను పరిశీలించి వివిధ పథకాల అమలును పరిశీలించాలని ఆయన కోరారు.

శునకాల సంచారంతో బెంబేలు..

- వాహనదారులపై దాడికి పాల్పడుతున్నవైనం
- స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో స్థానికుల ఆందోళన

జాతీయ రహదారిపై శునకాల స్వైరవిహారం

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 22 : ద్విచక్ర వాహనదారులపై తరచూ గ్రామసింహాలు దాడి చేస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో ప్రయాణించడానికి ప్రజలు జంకుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంతో పాటు శివునిపల్లిలో ద్విచక్ర వాహనదారులకు కుక్కల స్వైర విహారం బెంబేలిస్తున్నది. రహదారిపై సుమారు పది కుక్కల వరకు గుంపులుగా సంచరిస్తూ రాత్రివేళ ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారిని వెంబడిస్తున్నాయి. ఇటీవల పలువురిపై దాడి చేయడంతో గాయపడ్డారు. దీంతో వాహనదారులు వీటి నుంచి తప్పించుకోవడానికి అతివేగంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. గ్రామాల్లోనూ శునకాల గుంపులను చూసి మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. జాతీయ రహదారిపై, శివునిపల్లి రైల్వేస్టేషన్ మసీదు వద్ద వీటి బెడద తీవ్రంగా ఉంది. దీంతో ఇటువైపు వచ్చే వాహనదారులకు గుండెల్లో వణుకు పుడుతున్నది. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

కోమల్ల హెచ్ఎంను బదిలీ చేయాలి

కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

రఘునాథపల్లి, జూలై 22 : మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే నర్సింహులును తక్షణమే బదిలీ చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న నర్సింహులుకు మతిస్థిమితం సరిగా లేదన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై నెల రోజుల క్రితం తాము హెచ్ఎంను నిలదీసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దీనిని పరిశీలించి హెచ్ఎంను బదిలీ చేయాలని కలెక్టర్‌ను కోరగా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తాటికొండ వెంకటేశ్‌యాదవ్, బంద కుమారస్వామి, బొల్లపల్లి కుమారస్వామి ఉన్నారు.

కేశిరెడ్డిపల్లిలో రెండిండ్లు నేలమట్టం

బచ్చన్నపేట, జూలై 22 : మండలంలోని కేశిరెడ్డిపల్లిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రెండు ఇండ్లు కూలిపోయాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్లగొప్పుల ఏసవ్వ, విజయ్‌కి చెందిన ఇండ్లు వానలకు తడిసి కూలిపోయాయి. ఏసవ్వ నిద్రించే సమయంలో ఇల్లు కూలింది. ఆమె పడుకున్న గది కాకుండా మరో పక్క కూలడంతో తృటిలో ప్రమాదం తప్పినట్లయింది. బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పంట రుణాల మాఫీ రైతులకు వివరించాలి
- అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

బ్యాంక్‌లో రైతు రుణమాఫీ వివరాలు తెలుసుకుంటున్న పింకేశ్‌కుమార్

పాలకుర్తి రూరల్, జూలై 22: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ కమిటీ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తొర్రూరు(జే), బమ్మెరలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ కమిటీల పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత అమ్మ ఆదర్శ కమిటీలదేనన్నారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేశామని, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని ఏపీజీవీ బ్రాంచిలో రైతు రుణమాఫీపై మేనేజర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ. లక్ష రుణమాఫీ అయిన ప్రతి రైతు ఖాతా రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. రుణ మాఫీ అయిన రైతుల లిస్టును గ్రామ పంచాయతీ సెక్రటరీల ద్వారా జీపీలకు సమాచారం అందించాలన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రతి బ్యాంకులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారుల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట ఐబీ డీఈ శ్రీకాంత్ శర్మ, ఏఈ సాపంత్, ఎంపీడీవో ఆవుల రాములు, ఏడీఏ పరశురామ్‌నాయక్, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు బీ మహేశ్, ఎం యుగేందర్, శ్రీకాంత్, ఏఈవోలు ముత్తినేని వెంకటేశ్, సంధ్య, ముచ్చింతల రామ్మోహన్‌రావు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

జఫర్‌గఢ్, జూలై 22 : మండలంలోని సాగరం, కోనాయిచలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చిన్నారుల తల్లులకు అక్షరాభ్యాసంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్యపై వివరించారు. చిన్నారులతో విచిత్ర వేషధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయరాణి, నిర్మల, సునీత, గీతా రాణి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 22 : మండలంలోని విశ్వనాథపురానికి చెందిన కేశోజు సతీశ్(36) చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వడ్రంగి వృత్తి చేసే కేశోజు సతీశ్‌కు ఫిట్స్ వ్యాధి వచ్చింది. ఈ క్రమంలో గత నెలలో వాహనం ఢీకొనగా కాలు విరగడంతో నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో చేర్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి చెల్లెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

కులగణన ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి

జనగామ రూరల్, జూలై 22 : కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకారం కులగణన చేపట్టి బీసీలకు 22 నుంచి 42 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బిజ్జ రమేశ్ డిమాండ్ చేశారు. దీనిపై సోమవారం జనగామలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకందారుల సొసైటీ సభ్యులు గతంలో గొర్రెల యూనిట్ల కోసం చెల్లించిన డీడీల డబ్బులను వారి బ్యాంకు అకౌంట్‌లో జమచేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వెంటనే గొల్ల కురుమలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేశ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు పవన్‌శర్మ, ఉపాధ్యక్షుడు నిమ్మల మధు, మండల ప్రధాన కార్యదర్శి బండ శ్రీనివాస్, యువమోర్చా మండల అధ్యక్షుడు కీర్తి వెంకటేశ్, బొల్ల సిద్దులు, గడ్డం శ్రీనివాస్, చింతపండు వెంకటేశ్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నంద్‌గౌడ్ ఆదేశాల మేర జిల్లా నాయకుడు గుంటి అజయ్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాసాని సత్యనారాయణ, నాయకులు పెదగోని రాజు, ఇల్లందుల భాస్కర్, తిమ్మాపురం అనిల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం బీజేపీ ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు మామిండ్ల సోమన్నతో కలిసి వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి ఏడు నెలలైనా బీసీలకు రిజర్వేషన్లు పెంచలేదన్నారు. ఆనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంపత్, నాయకులు కాసోజు సమ్మయ్యచారి, గణగాని రాజు, కోడిశాల యాదగిరి, చల్ల వినయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చిల్పూరులో..

చిల్పూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ నేతృత్వంలో తహసిల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంట ఉపేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేలిశాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి ముంగి ధనుంజయ్‌గౌడ్, బాల్నె శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు ఊరడి రాజు, ప్రధాన కార్యదర్శి వేల్పుల సంపత్, నాయకులు పెండ్యాల దిలీప్, సాదం వేణు, సాదం భీమయ్య, శ్రీనివాస్ యాదవ్, సాదం రామరాజు, మారబోయిన రమేశ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సట్ల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల కేంద్రంలోని తహసిల్ ఎదుట ఆ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్, ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కిశోర్, ప్రధాన కార్యదర్శులు బూర్ల విష్ణు, గోనెల శ్రీనివాస్, కార్యదర్శి రాజేశ్‌రెడ్డి, రమేశ్, నాయకులు రజిత, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, నాయకులు కే శరత్‌కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన రమేశ్‌యాదవ్

కేటీఆర్‌తో రమేశ్‌యాదవ్

రఘునాథపల్లి, జూలై 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ఐక్యంగా నిలిచి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

సీపీని కలిసిన దేవరుప్పల ఎస్సై

సీపీకి మొక్కను అందిస్తున్న ఎస్సై సృజన్‌కుమార్

దేవరుప్పుల, జూలై 22: దేవరుప్పుల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సృజన్‌కుమార్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సైగా ఇక్కడ విధులు నిర్వర్తించిన చెన్నకేశవులు జనగామకు బదిలీ కాగా, అక్కడ పనిచేస్తున్న సృజన్‌కుమార్‌ను దేవరుప్పులకు బదిలీ చేశారు. కాగా సృజన్‌కుమార్ సీపీని కలిసి మొక్క అందించారు. సీపీ అంబర్‌కిశోర్‌ఝా మాట్లాడుతూ క్ర